# మూగ వీణ

రచన :
తమ్మిశెట్టి రామారావు

అబ్బాయి వస్తున్నాడే!...అబ్బాయి వస్తున్నాడు! .. అంటూ పరంధామయ్యగారు వుత్తరం పట్టుకొని ఇంట్లో ప్రవేశించారు. ఆ కేకలువిని ఏమిటండీ? ప్రొద్దున్నే మీవ హడావిడి అంటూ జానకమ్మ వంటింట్లో నుండి బయటకు వచ్చింది. పండక్కిరమ్మని రవికి వుత్తరం రాసాముకదే! అందుకు వాడు వస్తున్నానని రాసాడు. ఇవాళే వస్తున్నాడట అంటూ పరంధామయ్యగారు వాలుకుర్చీలో నడుంవాల్చారు. జానకమ్మ కొడుకు వస్తున్నందుకు, కొండంత పొంగిపోయింది, క్రొత్త వంటలేమైతే వున్నాయో అవన్నీ కొడుక్కి చేసిపెట్టాలని ఆతృతతో వంటింట్లోకి వెళ్ళిపోయింది.

రవికాంత్ గబగబా వాల్తేరు స్టేషన్‌కి వచ్చాడు. ప్లాట్‌ఫారంపై ట్రయన్ బయలుదేరడానికి సిద్ధంగా వున్నది. రవి టిక్కట్టు కొనుక్కొని, ఎలాగో ఒక కంపార్టుమెంటులో కాలు పెట్టాడు. కంపార్టుమెంటు చాల క్రిక్కిరిసివుంది. బేగ్ టాప్‌పై పడేసి ఎలాగో సర్దుకొని నిల్చున్నాడు. రెండు గంటలసేపు ఓపికపడితే తన వూరు వచ్చేస్తుంది. తను సంక్రాంతి శెలవుల్లో వస్తున్నానని పేరెంట్సుకి లెటర్ రాసాడు. అది ఈ సరికి అందే వుంటుంది. ఇలా ఏవో వూహించుకొంటూ శరవేగంతో కనుమరుగవుతున్న చెట్లూ చేమల వంక చూస్తున్నాడు రవి.

ఒకసారి ఎందుకో ఎదుటి సీట్ల్లోకి చూసాడు. ఒక అందమైన అమ్మాయి మెరుపు తీగలా కనిపించింది రవికి. అచ్చంగా సినిమాలోని వాణిశ్రీ లాగ, చదువు సంస్కారంగల యువతిలాగే వుంది. చంద్రబింబం లాటి మోముపై కారు మేఘములవంటి ముంగురులు కదిలాడుతూవుంటే, ఆమె సవరించుకొంటోంది. ఆమె తన వంక చూస్తున్నట్టు గ్రహించాడు రవి. బలమైన అయస్కాంతము లాంటి ఆమె చూపు నవమన్మధుడులాంటి మన రవి మనసుమ[illegible]ది. రవి చూపుల్లో చూపులు కలిపాడు. [illegible]టుకో లేక తల దించేసుకొన్నది. రవి శూన్యంలోకి చూస్తున్నాడు.

తాను దిగబోయే స్టేషన్ వచ్చింది. ఆమెకూడ ఈ స్టేషన్‌లోనే దిగడానికి సిద్ధమైనట్లు కనిపించింది. రవి బేగ్ అందుకొని దిగి కేంటీన్‌కి వచ్చాడు. ఒక సింగిల్ కాఫీ సేవించి త్వరగా బయటపడ్డాడు. ఆ నవమోహిని రిక్షాలో వెళ్ళిపోతున్నట్లు కనిపించింది. బహుశా ఆ అమ్మాయిదికూడా ఈ వూరేమోనని అనుకొన్నాడు. ఒక రిక్షాలో తనూ బయలుదేరాడు.

రవి ఇంటికి రాగానే తల్లిదండ్రులకు నమస్కారం చేసాడు. పరంధామయ్యగారు రవిని కుశలప్రశ్నలతో ముంచి తేల్చారు. అన్నింటికీ రవి సమాధానాలిచ్చాడు తను శ్రద్ధగా బుద్ధిగా చదువుతున్నాననికూడ చెప్పాడు. తదనంతరం స్నానపానాలు కానిచ్చాడు. వడ్డన పూర్తి చేసి భోజనానికి పిల్చింది తల్లి. తండ్రి కొడుకు వచ్చి భోంచేసారు. భోజనానంతరం రవి విశ్రాంతికై తన గదిలో ప్రవేశించాడు.

రవి లేచే సరికి సాయంత్రం నాలుగైంది. ముఖం కడుక్కొని, కాఫీ పెట్టమని తల్లితో చెప్పి అలా పెరట్లోకి వెళ్ళాడు. ఎప్పుడూ లేంది రవికి ప్రక్క వాటాలోంచి సన్నని సంగీతం వినబడుతోంది. ఏమిటా అని అటుగా కిటికీలోకి చూసాడు. తన కళ్ళను తనే నమ్మలేకపోయాడు. తను ట్రయిన్‌లో చూసిన అమ్మాయే ఆమె వీణ ముందు కూర్చొని 'పాడమని నన్నడగవలెనా పదుగురెదుటా పాడనా? కృష్ణా పదుగురెదుటా పాడనా?' అన్న 'డాక్టర్ చక్రవర్తి'లోని పాట పాడుతోంది.

ఆ పాట ఆ సినిమాలో సావిత్రి పాడింది, సావిత్రి తన ఫేవరేట్. ఆమె నటించిన ప్రతి సినిమా తను తప్పక చూస్తాడు. ఆమెలోని నటనా చాతుర్యాన్ని గూర్చి తన ఫ్రండ్సుతో పదే పదే వాదిస్తుండేవాడు కాలేజీలో. ఆ పాటపాడుతున్నంత సేపు ఆ అమ్మాయి తనకు 'డాక్టర్ చక్రవర్తి'లోని సావిత్రి లాగే తోచింది. అలాగే చూస్తు వుండిపోయాడు.

ఇంతలో రవీ? ..రవీ?—ఎక్కడున్నావురా? అంటూ పిలుస్తూ జానకమ్మ పెరట్లోకి వచ్చింది. నీకోసం ఇల్లంతా గాలిస్తుంటే ఇక్కడేం చేస్తున్నావురా? అంటూ ప్రశ్నించింది. అబ్బే ఏంలేదమ్మా? ఊరకనే అంటూ నసిగి తల్లి వెంట ఇంట్లోకి నడిచాడు. కాఫీ త్రాగిన తర్వాత, అమ్మా! ఆ సంగీతం పాడుతున్న అమ్మాయి ఎవరే? అంటూ అడిగాడు రవి.

ఆ అమ్మాయి పార్వతమ్మగారి పిల్లరా! క్రొత్తగా ప్రక్కవాటాలో దిగారు. ఆ పిల్ల పేరు రాజేశ్వరి. స్కూలు ఫైనల్ పాసయిందట. ఇంకా పెండ్లికాలేదు. అని జానకమ్మ చెప్పింది.

రాజేశ్వరి!—చక్కటి పేరే. పేరుకతగ్గట్టు ఆమె రాజకుమారిలా వుంది. స్కూలు ఫైనలు పాసయిందట. సంగీతంలో గంధర్వులను మించినట్టుంది. ఆమె స్కూలు ఫైనలు తను బి.యస్సీ ఫైనలియర్ అనుకొన్నాడు రవి.

బట్టలు మార్చుకొని అలా వూళ్ళోకి బయలుదేరాడు రవి. త్రోవలో బాల్యమిత్రుడు సత్యం కనిపించాడు. ఇద్దరూ వూరి వెలుపలి పొలాలవైపు షికారుకి బయలుదేరారు. స్నేహితు లిద్దరూ పిల్లగాలితోబాటు, పల్లె పడుచుల అందాల్ని తిలకించి చీకటిపడుతూంటే ఇంటి ముఖం పట్టారు.

ఆ మరునాడు వుదయం అత్తయ్యా!...అత్తయ్యా!... మా అమ్మ పిండి జల్లెడ ఇమ్మంది. మళ్ళీ ఇప్పుడే తెచ్చి ఇచ్చేస్తాను. అంటూ ఒక సన్నని కోయిలకంఠం మురళీగానంలా వినపడింది రవికి. ఎవరబ్బా? అనుకొంటూ తన రూంనుండి బయటికి వచ్చాడు. భ్రమకాదు, అమ్మాయే. రాజేశ్వరే అక్కడ ప్రత్యక్షమైన దేవత. రవిని చూసి సిగ్గుతో తన తలవంచేసుకొన్నది. లోపలి నుండి జానకమ్మ ఏమిటికోడల పిల్లా? ఏమిటి విశేషం అంటూ వచ్చింది. రాజేశ్వరి తనరాక సంగతి చెప్పింది. జానకమ్మ జల్లెడ ఇచ్చింది. ఆ అమ్మాయి వెళ్ళిపోయింది.

ఇంట్లో కూర్చొన్న రవికి ఏమీ తోచలేదు. అలా టేబులుపై పడేసి వున్న చలంగారి 'జీవితా దర్శాలు' అను నవల తీసాడు. చలంగారి రచనంటే తన కెంతో ఇంటరెస్ట్ ముక్కుసూటిగా వున్నదున్నట్లు రాస్తూ, మంచి 'కొటేషన్' ఇస్తారాయన. చలంగారి రచనలంటే కొందరికి కిట్టక పోవచ్చు. కాని తను మాత్రం వారి ప్రతి నవల తప్పక చదివి తీరుతాడు. నవల సగం చదివే సరికి బద్ధకం పుట్టింది రవికి. ఇక లాభంలేదని మడిచేసి, తర్వాత చదువుకోవచ్చని లేచాడు.

ఇంట్లో కూర్చుంటే ఇక బోర్ కొడుతుందని అలా రోడ్డుమీదకి వచ్చాడు. ఒక ఫర్లాంగు దూరంలో రాజేశ్వరి కనిపించింది. ఆమె చేతిలోని పూల సజ్జచూసి, వేణుగోపాలస్వామి గుడికి వెళుతున్నదని గ్రహించేడు రవి. ఇదే సమయమని తనూ గుడికి బయలుదేరాడు. రాజేశ్వరి దైవ దర్శనంకానిచ్చుకొని వచ్చి ప్రాంగణంలో కూర్చొంది. రవి గబగబా ప్రాంగణంలోకి అడుగు పెట్టాడు. ఇద్దరు ముగ్గురు దైవదర్శనానికి వచ్చి వారొకచోట కూర్చొన్నారు. రాజేశ్వరి వారికి కొంచెం దూరంలో వుంది.

రాజేశ్వరి వున్నచోటికి వచ్చాడు రవి. ఆమెనుద్దేశించి, ఏమండీ! మీరు కోవెలకు వచ్చారా అన్నాడు సంభాషణ ఎలా మొదలు పెట్టాలో తెలియక. రవి అంత చనువు తీసుకొని మాట్లాడుతూవుంటే, రాజేశ్వరికి కోపమూ, భయమూ ఒక్కసారే కలిగాయి. ఏదో [illegible] భావంగా అవుననట్లు తలూపింది. మరి మాటలు దొరకలేదు రవికి. రెండు నిముషాలసేపు మౌనంగా వూరుకొన్నాడు. మెదడు రైలింజనులా పనిచేస్తోంది.

"మీరు ఎంతబాగా పాడతారండీ! మీ కంఠం ఎంత మధురంగా వుంటుందని" రవే మళ్ళీ అన్నాడు. రాజేశ్వరి చాలా 'థాంక్స్' అని కళ్ళతో చెప్పి, పెదవులతో ఒక నవ్వు పారేసింది.

ఏమండీ! మీరు ఏమీ అనుకోకపోతే, ఒక మాట అడగాలని వుంది ఏమంటారు? అని ఆమె వైపు చూసాడు. అదేమిటో చెప్పమన్నట్లు తలూపింది తను. నేను మనస్ఫూర్తిగా మిమ్మల్ని ప్రేమిస్తున్నానండి. మీకూ ఇష్టమైతే పెండ్లి చేసుకొంటాను. మీరు నమ్మకపోతే దేవుని ఎదుట ప్రమాణంచేసి చెపుతున్నాను. అంటూ గబగబా చెప్పేసి, తేలిగ్గా శ్వాస పీల్చుకొన్నాడు రవి. రాజేశ్వరి నిట్టూర్చి అదోలా నవ్వుకొంది.

ఆ నాటినుండి వారిలో ప్రేమాంకురం మొలకెత్తి చివురించి పూవులు పూసింది. రవి ఆమెను ముద్దుగా రాజీ అని పిలిచేవాడు. సంక్రాంతి సెలవులు చకచకా గడచిపోయాయి. రెండు రోజుల్లో కాలేజీకి తను వెళుతున్నట్లు రాజేశ్వరికి చెప్పాడు. రాజేశ్వరి బాధపడింది. ఈసారి వెళితే రవి 'పెనల్ ఎక్జామ్స్' రాసిగాని రాడు. ఏమైనా సంగతులుంటే లెటర్ రాయమని తన కాలేజి అడ్రెసు ఇచ్చాడు రవి. చివరిసారి వీడ్కోలందుకొని తనఫోటో ఒకటి రాజేశ్వరికి ఇచ్చి వెళ్ళి పోయాడు రవి.

రవి కాలేజికి వెళ్ళిన దగ్గర నుండి రాజీకి అదోలా వుండేది. పనిపాటుల్లో చాలా బద్ధకస్తురాలై పోయింది. పార్వతమ్మ అస్తమానూ రాజీని మందలిస్తూ వుండేది. మునిపటిలా రాజీకి సంగీతంమీదకూడ శ్రద్ధా తగ్గింది. రవి రూపమే తన కళ్ళకు కట్టినట్లు కనిపించేది. తన హృదయఫలకం మీద రవి ముద్రపడిపోయాడు మరి.

రాజేశ్వరి తండ్రి గోవిందయ్య పట్నంలో మంచి బిజినెస్ మేన్. కారణాంతరాలవల్ల కుటుంబాన్ని ఇక్కడ వుంచవలసి వచ్చింది. [illegible] వచ్చిందని, త్వరలో మంచి వరుణ్ణి చూసి పెళ్ళి చేసెయ్యాలని గోవిందయ్యగారు నిశ్చయించుకొన్నారు. ఈ సారి ఇంటికి వచ్చేటప్పుడు మంచి సంబంధం చూసే వచ్చారు. వరుడు ఇంజనీర్, పేరు శివరాం.

భార్యతో రాజీకి తెచ్చిన సంబంధాన్ని గూర్చి చెప్పారు. వరుడి ఫోటోకూడ చూపించారు. మరి ఈ

సంగతి అమ్మాయికి చెప్పి చూద్దాం. మనకి నచ్చితే మట్టుకు దానికి నచ్చద్దా ఏమిటి? అంటూ వెళ్ళిపోయింది, పార్వతమ్మ. జరిగిన సంభాషణంతా తలుపు చాటునుండి రాజీ వింటూనే వుంది? ఆమె గుండెల్లో రాయి పడింది ఇప్పుడెలా ? తన ప్రేమ సంగతి చెప్పితే ఏమంటారో ? తల్లికి నచ్చ చెప్పగలదు. కాని తండ్రికి ఎదురు చెప్పే ధైర్యంలేదు. తండ్రి మాటకి ఎదురులేదు.

తను రవికి మనసిచ్చి పుచ్చుకొన్నది. రవికి దూరమై తను బ్రతకగలదా? రవిలేని తన జీవితం చీకటిమయం. ఏనాటికైనా సరే రవి సాన్నిధ్యంలోనే తన తనూలత వాడి రాలిపోవాలి. రవితో గడపిన మధుర క్షణాలు గుర్తుకు రాగానె నెమరువేసుకొంటూ పెరట్లోకి వచ్చి మల్లె పందిరి క్రింద కూర్చొని వలవలా ఏడ్చింది.

అదే మల్లె పందిరి రవి సాన్నిధ్యంలో దేవతలు కట్టిన పెండ్లి పందిరిగా ఆనాడు రూపొందిపది. రవి ఒడిలో తలవాల్చి కమ్మని కలలు కనేది. భావి జీవిత సౌధానికి సుందర సోపానాలు వేస్తూ, వారు ప్రేమ సాగరంలో సుదూరతీరాల్లో విహరించేవారు.

ఒకవాడు పైన పోయే మిధునపక్షుల వైపు చూపిస్తూ, రాజీ! ...దైవ సంకల్పంచే మనం వియోగ మందితే నీవు భరించగలవా? ముదెపంగా అన్నాడు రవి. ఏమిటీ ఈ శుభవేళ రవినోటి వెంబడి అపశకునపు పలుకులు అనుకొంది మనసులో. ఏమిటి రవి నీపాడు ఆలోచన. మనకి వియోగమా? అది ఎన్నటికీ జరగదు. "ఒక వేళ మనకి ఎడబాటే కలిగినవాడు, ఈ రాజీ నీకు దూరమై క్షణం బ్రతికుండదని మాత్రం నీవు తెలుసుకో" అన్నది రాజీ.

ఆనాటి సంభాషణే రాజీ మస్తిష్కంలో సినిమా రీల్లా తిరుగుతూవుంటే కాలాన్ని మరచి అలాగే కూర్చొండి పోయింది. రాజీ!...రాజీ!...అన్న తల్లి కేకలు విని వులుక్కిపడి ఈలోకం లోనికి వచ్చింది. వస్తున్నా అమ్మా! అంటూ కళ్ళంట కారుతున్న అశ్రువులను తల్లికి కనబడకుండా పైట కొంగుతో వత్తుకొని లేచింది.

ఆ రాత్రి భోజనానంతరం పార్వతమ్మ రాజీ గది లోనికి వచ్చేటప్పటివరకూ మనోహరుని ఫోటో చూస్తున్న రాజీ, తల్లి రాకను గమనించి తలదిండు క్రింద పెట్టేసింది. పార్వతమ్మ వచ్చి వాణీ సంగతి విన్నావటే అంటూ ప్రక్కన కూర్చొంది. దానికేమమ్మా చక్కని సంబంధం కుదిరింది త్వరలో వివాహం కాబోతున్నది అన్నది రాజీ. రాణీతనూ ఒకే ఈడూ జోడూ. తన ప్రాణస్నేహితురాలు పైగా.

మరి నీవుకూడ త్వరలో ఆ మూడు ముళ్లూ పడాలని ఆ వెంకటేశ్వరస్వామిని ప్రార్థిస్తున్నా. మీ నాన్నగారు నీకు అన్ని విధాలతగిన చక్కని సంబంధం తెచ్చారు. వరుడు ఇంజనీరట. కుర్రాడు లక్షణంగా వున్నాడు. చూడు అని ఫోటో చూపించింది. తల్లికి ఏం చెప్పాలో బోధపడలేదు రాజీకి.

"ఇప్పుడు నా పెళ్ళికేం తొందర వచ్చిందమ్మా! పైపు పరీక్షకు వెళుతున్నానుగా. అది పూర్తయిన తర్వాత ఆలోచిద్దాం" అంది కిటికీలోంచి బయటకు చూస్తూ రాజీ.

అదేమిటే రాజీ? అలా అంటున్నావు. పెండ్లి గొడా కలూ మానేసి ఏం చేద్దామనుకొన్నావు? ఉద్యోగం చేస్తావా? వూళ్లు ఏలుతావా? చెప్పిన మాటవిని వచ్చిన సంబంధాన్ని కాదనకు.

"అమ్మా! నాకీ సంబంధం ఇష్టంలేదే? నాకీ పెండ్లి వద్దు. నన్ను బలవంతం చేయకమ్మా? నీకు పుణ్యముంటుంది" అంటూ రాజీ తల్లి వడిలో తలవాల్చి బావురు మంది.

రాజీ మాటల తీరూ వాలకం పార్వతమ్మకి ఏమీ పాలుపోలేదు, కూతురి మనసులోవున్న వుద్దేశం ఏమిటో తెలియదు. చూడు రాజీ! ని మనసులో ఏం బాధ వున్నదో పైకి చెప్పకుండా ఇలా ఏడిస్తే మాకేం తెలుస్తుంది? కన్నతల్లి దగ్గర దాపరికం ఏమిటే? ఒక్కగానొక్క బిడ్డవు. నీ సుఖమేకదమ్మా నేను కోరేది. అదేమిటో చెప్పు అని కూతురిని బుజ్జగించింది. పార్వతమ్మ.

రాజీ తన ప్రేమ సంగతి తల్లికి చెప్పింది. తను పెళ్ళంటూ చేసుకొంటే రవినే చేసుకోంటానంది. తల్లీ కూతురి మధ్యా ఐదు నిముషాలు నిశ్శబ్దం తాండవించింది. ఇప్పుడెలా కథ అడ్డం తిరిగింది.? అని మనసులో అనుకొంటూ, సరేలే నీవేమీ దిగులుపడకు మీ నాన్న గారితో చెప్పి చూస్తానంటూ అక్కడ నుండి వెళ్ళిపోయింది పార్వతమ్మ.

భార్య చెప్పింది విని గోవిందయ్యగారు అగ్గిమీద గుగ్గిలంఅయి పోయారు. పెద్దవాళ్ళకు ముందట మాటిచ్చి ఇప్పుడు కాదంటే ఏం బాగుంటుంది, మాట తప్పి పది మందిలో ఎలా తిరగమంటావు? రాజీ నామాట కాదన దనే నమ్మకంతో ఒప్పుకున్నాను. ఎలాగైనా సరే ఈ పెండ్లి జరిగి తీరవలసిందే. కూతురనే మమకారం నాకూ వుంది. దాన్ని గొప్పింటివాళ్ల చేతుల్లో పెడితే సుఖంగా కది కాలాలపాటు వుంటుంది. అని గోవిందయ్యగారు చెప్పారు.

(తరువాయి 26వ పేజీలో)

నండి, మీరు చచ్చిపోయి మాకు ఎవరూ లేకుండా పోయేరా! అంటూ తండ్రి శవంమీద పడి విలపించ సాగింది.

---

(21వ పేజీ తరువాయి)

రాజీ మాత్రం ససేమిరా పెండ్లికి ఒప్పుకోనని పట్టు బట్టింది. తండ్రి తన పరువు కాపాడమని కూతుర్ని ప్రాధేయపడ్డాడు. నీవు గనుక ఈ పెండ్లి చేసుకోక పోతే నాకు మరణమే శరణ్యం అన్నారు. తండ్రి అలా ప్రాధేయపడుతుంటే నీమనసెలా ఒప్పుకొంటుందే రాజీ, మీ నాన్నగారి మాట నిలబెట్టు తల్లీ, వారి గురించైనా ఆలోచించి నీ మనసు మార్చుకోవే, ఒక ప్రక్క తల్లి దీనాలాపన. ఎటూ చెప్పలేక అక్కడనుండి వెళ్ళి పోయింది రాజీ. మౌనం అంగీకార సూచనే అనుకొన్నారు వారు.

జరిగిందాన్ని తెల్పుతూ రవికి లెటర్ రాసింది. జాలం చేయక వెంటనే బయలుదేరి రావలసినదిగా మరీ మరీ హెచ్చరించింది. రవికోసం శరత్కాల చకోరపక్షిలా నిరీక్షిస్తూ వున్నది. పెండ్లి ముహూర్తం నిర్ణయమై పోయింది. ఇంకొక్క రోజే గడవుంది. రవి వస్తాడన్న ఆశమాత్రం తనలో మిణుకు మిణుకుమని మెరుస్తున్నది.

వుత్తరం అందినా చదువుకొనే తీరిక తనకు లేక పోయింది రవికి. ఒక ప్రక్క ప్రాక్టికల్సు, మరో ప్రక్క ఫైనల్ ఎగ్జామ్స్ తన్నుకొస్తున్నాయి. తీరుబాటుగా కూర్చొని చదువుకోవచ్చని అనుకొన్న తనకు ఇప్పటికి గాని వుత్తరం చదువుకోనడానికి అవకాశం దొరక లేదు. వుత్తర గుర్తుకువచ్చి ఫేంటులోంచి తీసిచదువ సాగాడు. అది రాజీ రాసినది. అందులో ఇలావుంది.

ప్రియమైన రవికి—

మా నాన్నగారు నాకు పెండ్లి నిర్ణయించేసారు. నా ఇష్టాయిష్టాలతో వారికి పనిలేక పోయింది. భారత నారి మనసారా ఒక్కరినే ప్రేమిస్తుంది, పూజిస్తుంది. దానికి విరుద్ధమై ఏనాడూ జీవించలేదు. నీకు దూరమై నేను జీవించలేను. నీవు త్వరగావస్తే, మనకు ఏదోక మార్గం దొరక్కపోదు. త్వరగా రావలెను.

ఇట్లు,
రాజీ.

ఉత్తరం మడిచి వెంటనే బయలుదేరాడు రవి. ట్రయిన్‌లో కూర్చొన్నాడేగాని మనసు పరిపరి విధాల పోతోంది. ఎంతట రాజీని కలుసుకొంటానా అన్న ఆతృత, ఉరకలు వేస్తూ పోతున్న జనాన్ని మించి పోతున్నది. ట్రయిను దిగే సరికి తెల్లవారింది. టైం చూసుకొంటే ఐదున్నర అయింది. త్వరగా నడక ప్రారంభించాడు.

వీధి మలుపు తిరిగే సరికి గొల్లున గోల, సంతాప వచనాలు ఏడ్పులు పెడ బొబ్బలు. వచ్చేపోయే జనం. గుసగుసలు. రాజేశ్వరి చచ్చిపోయిందట. ఏమీ విడ్డూర మోగాని. అంటూ విషాదవార్త రవి చెవిని బడింది. జనాన్ని త్రోసుకొంటూ గబగబా లోపలకు వెళ్ళాడు. వీణముందు కూర్చొన్న రాజీ కళ్ళకు కనబడింది. వీణపై తల ఆన్చివుంది. నిర్జీవం ఆమెలో గోచరించే సరికి రవి తెల్లబోయాడు.

ఏమిటీ ఈ విపరీతం భగవాన్ రాజీని నాకు దూరం చేసావా? కడసారిగానైనా ఆ మూగ వీణ పలుక్కు నేను నోచుకోలేదా? ఆ వీణపై ఇక తియ్యని రాగం పలకదా? ఏవో పిచ్చి మాటలు...అక్కడ నిలవలేని కాళ్లు శూన్యం వైపు బరువుగా నడిసాయి.

---

(5వ పేజీ తరువాయి)

చందన్‌రామ్ తోడ్పడ్డాడు. 'ఇది బాగా తింటుంది, బాగు తాగుతుంది, బాగా పండుతుంది' సానోరా–64 రకాన్ని గురించి చందన్‌రామ్ అన్నమాటలివి.

గుజరాత్ రాష్ట్రంలోని సూరత్ జిల్లాకు చెందిన కథోర్ గ్రామవాసి భారత్‌కుమార్, యువకుడైన ఈ రైతు ఎకరానికి 1966 కిలో గ్రాముల (సుమారు 1 టన్నుల) జొన్నను పండించి 1965–66 గుజరాత్ రాష్ట్రపు జొన్న బహుమతిని పొందాడు. ఎరువులు, రసాయని కపు టెరువులు ఉపయోగించి, విత్తనములను మందులతో శుద్ధిచేసి, శ్రేయస్కరమైన సాంద్ర వ్యవసాయ పద్ధతులను [illegible]ంచి, భారత్‌కుమార్ ఈ బహుమతిని పొందగలిగాడు.

Edited and Published by A. N. Raghavachar, No 6-B. Murugesamudali Street, Madras-1
Printed by R. Bakthavachalu Bharathamatha Press No. 39, Anderson St, Madras-1